క్లుప్తంగా

ఎస్సీ కార్పొరేషన్ ఈడీని కలిసిన మాదిగ జేఏసీ నేతలు

ఆదిలాబాద్‌రూరల్: గత రెండు రోజుల కిందట ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు స్వీకరించిన మనోహర్ రావును తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆయన ఛాంబర్‌లో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని నిరుపేద ఎస్సీలకు రాబోయే రోజులలో రుణాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ మాదిగ, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు నక్క రాందాస్ మాదిగ, బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు మల్యాల స్వామి, జిల్లా కమిటీ నాయకులు జువాక నరసింహులు మాదిగ, కత్తి గంగాధర్ మాదిగ, అశోక్ మాదిగ, మహేందర్ మాదిగ, చొప్పదండి భూమన్న మాదిగ, బట్టు మహేందర్ మాదిగ, తదితరులు ఉన్నారు.

రోడ్డు భద్రతపై ప్రయాణికులకు అవగాహన

ఆదిలాబాద్: శ్రావణమాసం పురస్కరించుకొని శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులను ముందస్తుగా రిజర్వేషన్ చేసుకుంటే 10% రాయితీ కల్పిస్తున్నట్లు ఆర్టీసీ ఏడీసీలు ఎస్.శంకర్, లక్ష్మణ్ అవగాహన కల్పించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఠాకూర్ హోటల్ ఆర్టీసీ బస్సు స్టాప్ వద్ద ఆర్టీసీ ఆధ్వర్యంలో అందజేస్తున్న సౌకర్యాలను ప్రయాణికులకు వివరించారు. విలేజ్ బస్ ఆఫీసర్ సతీశ్ తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సుల సమస్యలపై వినతి

బోథ్: బోథ్ ఆర్టీసీ బస్సుల సమస్యలపై మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అనిల్ కుమార్, గ్రామస్తులు సోమవారం మండల కేంద్రానికి వచ్చిన నిర్మల్ ఆర్టీసీ డీఎం ప్రతిభకు వినతిపత్రం అందించారు. కిన్వట్ బస్సును పునరుద్ధరించాలని కోరారు. బోథ్ నుంచి నిర్మల్‌కు ఉదయం 5.30 గంటలలకు బస్సు నడపాలని కోరారు. బోథ్ నుంచి నిగిని గ్రామానికి 3 ట్రిప్పుల బస్సులు వేయాలన్నారు. కంట్రోలర్ మల్లెపూల సుదర్శన్, విశాల్, రాజు, రాజేష్, సర్దార్, కాశీనాథ్ తదితరులు ఉన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన ప్యానల్ అడ్వకేట్

ఆదిలాబాద్‌టౌన్: ఇటీవల రిమ్స్ ప్యానల్ అడ్వకేట్‌గా నియామకమైన జొందాలే అజయ్ కుమార్ సోమవారం జిల్లా జడ్జి కె.ప్రభాకర రావును మర్యాదపూర్వకంగా కలిశారు. రిమ్స్ ప్యానల్ అడ్వకేట్‌గా శక్తి సామర్థ్యాల మేరకు బాధితులకు న్యాయ సలహాలు, అవసరమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. న్యాయవాదులు భగత్ మహేందర్, రాగం ప్రశాంత్ ఉన్నారు.

ప్రతీ శుక్రవారం డ్రైడే నిర్వహించాలి

నార్నూర్: సీజనల్ వ్యాధుల నివారణ కోసం ప్రతీ శుక్రవారం డ్రైడే నిర్వహించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాంబాబు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డ్రైడే కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బందితో కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. సీహెచ్‌వో లక్ష్మి, హెచ్‌ఈవో రాథోడ్ తులసీదాస్, హెడ్ నర్స్ పీహెచ్‌ఎన్‌వో సుశీల, హెల్త్ సూపర్‌వైజర్ చౌహన్ చరణ్ దాస్, ఫార్మసిస్ట్ విలాస్, సిబ్బంది సత్తవ్వ తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు సరికాదు'

ఎదులాపురం: ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌పై ఆదిలాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆదిలాబాద్ రూరల్ మండల బీజేపీ అధ్యక్షుడు కుంచెట్టి సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మాట్లాడారు. రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ విషయానికి సంబంధించి రైతులకు ఇచ్చే నష్టపరిహారం విషయంలో ఎమ్మెల్యే రైతులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యేకు వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. నాయకులు దయాకర్, కొడపలింగు, మహేందర్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

'వర్గీకరణ విరమించుకునే వరకు ఉద్యమిస్తాం'

ఉట్నూర్‌రూరల్: సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ తీర్పును విరమించుకునే వరకు ఉద్యమిస్తామని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్ అన్నారు. సోమవారం సంఘం జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి, రాష్ట్ర అధ్యక్షుడు జుపాక సుధీర్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎస్సీల వర్గీకరణకు వ్యతిరేకంగా మహా ధర్నా చేపట్టామన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆరే దేవకర్ల, మహిళా రాష్ట్ర కార్యదర్శి బబిత తదితరులు పాల్గొన్నార న్నారు. అనంతరం నాగర్‌కర్నూలు ఎంపీ మల్లురవిని కలిసి వినతిపత్రం అందించామని పేర్కొన్నారు.








వాట్సాప్.. అధికారులు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారులు అర్జీలు స్వీకరిస్తున్నారు. ఒకపక్క కలెక్టర్ అర్జీలు స్వీకరిస్తుండగా, మరోపక్క జిల్లా అధికారులు వారి ఫోన్‌తో కాలక్షేపం చేస్తున్నారు. కొందరు ఫోన్‌లో మాట్లాడుతూ, మరికొందరు వాట్సాప్ చూస్తూ 'సాక్షి' కెమెరాకు చిక్కారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్

మృతిచెందిన సమగ్ర శిక్షా ఉద్యోగులకు నివాళి



ఆదిలాబాద్‌టౌన్: నివాళులర్పిస్తున్న ఉద్యోగులు

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ రాష్ట్ర సమగ్రశిక్షలో పనిచేస్తూ మృతిచెందిన ఉద్యోగులకు సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆదిలాబాద్‌అర్బన్ ఎంఈవో కార్యాలయంలో నివాళులర్పించారు. బాధిత ఉద్యోగుల కుటుంబా లను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని పేర్కొన్నారు. సీఆర్పీలు దర్శన్, అశ్వక్, విజయ్, భానుశంకర్, జావిద్, తేజస్వి, సీసీవో రమేశ్, ఆఫ్రిన్, మంజుల, ప్రియాంక పాల్గొన్నారు.

తాంసి: తెలంగాణ రాష్ట్ర సమగ్రశిక్షలో పనిచేస్తూ మృతిచెందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఉద్యోగుల అధికార ప్రతినిధి రవీందర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో సమగ్రశిక్షలో పనిచేస్తూ అమరులైన ఉద్యోగులకు నివాళులర్పించారు. మృతిచెందిన వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. పార్థసారథి, స్వామి, భోజన్న యాదవ్, రాజేశ్వర్, ప్రభావతి, సురేందర్ ఉన్నారు.



తాంసి: నివాళులర్పిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

బోథ్: సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరారు. సోమవారం ఇటీవల మృతిచెందిన సమగ్రశిక్ష ఉద్యోగులకు నివాళులర్పించారు.

నార్నూర్: సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నార్నూర్, గాదిగూడ మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు వినూత్న పద్ధతిలో నిరసన తెలిపారు. ఇటీవల మరణించిన సమగ్రశిక్ష ఉద్యోగులకు నివాళి అర్పించారు.

కేజీబీవీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



నివాళులర్పిస్తున్న కేజీబీవీ ఉద్యోగులు

నేరడిగొండ: కేజీబీవీలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ రజిత అన్నారు. సోమవారం కేజీబీవీ పాఠశాల, కళాశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీల్లో విధినిర్వహణలో మృతిచెందిన మహిళా ఉద్యోగులకు నివాళులర్పించారు. సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకపోవడంతో చాలీచాలని వేతనాలు, మానసిక ఒత్తిడితో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. సీఆర్టీలు, పీజీ సీఆర్టీలు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వేయర్లకు పోస్టింగ్

కైలాస్‌నగర్: ఇటీవల జరిగిన ఉద్యోగుల సాధారణ బదిలీల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖకు నిజామాబాద్ జిల్లా నుంచి వచ్చిన ఐదుగురికి పోస్టింగ్ లిచ్చారు. జిల్లాలో పనిచేస్తున్న మరో ఐదుగురు మండల సర్వేయర్లకు సైతం స్థాన చలనం కలిగింది. జిల్లాలోని వివిధ మండలాలకు వారిని బదిలీ చేస్తూ కలెక్టర్ రాజర్షి షా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సర్వేయర్ల కొరత కారణంగా పలువురికి రెండేసి మండలాల బాధ్యతలు అదనంగా అప్పగించారు. వీరంతా ఆయా మండల తహసీల్దార్ల వద్ద రిపోర్టు చేసిన అనంతరం విధుల్లో చేరనున్నారు.

సర్వేయర్ పేరు	పనిచేస్తున్న మండలం	కొత్త పోస్టింగ్ మండలం
1. గోవింద్‌నాయక్	బేల	ఆదిలాబాద్ అర్బన్, మావల
2. ఆర్.గంగారాం	గుడిహత్నూర్	ఆదిలాబాద్ రూరల్
3.ఎస్.సుదర్శన్	నిజామాబాద్	జైనథ్
4. అఖిల	నిజామాబాద్	బేల
5. ప్రసాద్	నిజామాబాద్	తాంసి, తలమడుగు
6. డి.బాపూరావు	ఇచ్చోడ	బజార్‌హత్నూర్, బోథ్
7. జి.శ్రీనివాస్	నిజామాబాద్	ఇచ్చోడ
8. ఎస్.రాజు	నిజామాబాద్	గుడిహత్నూర్
9. అలావ్‌సింగ్	నార్నూర్	ఉట్నూర్, ఇంద్రవెల్లి
10. తారాచంద్	ఇంద్రవెల్లి	నార్నూర్, గాదిగూడ

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఖండిస్తున్నాం

ఇచ్చోడ: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను విశ్వహిందు పరిషత్ ప్రఖండ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని మండల ప్రఖండ అధ్యక్షుడు పిల్లి నరేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో అల్ప సంఖ్యాకులైన హిందువులు, మందిరాలపై జరుగుతున్న దాడులను ప్రతీ ఒక్కరు ఖండించాలన్నారు. సమావేశంలో ప్రఖండ కార్యదర్శి గెడం నగేందర్, భజరంగ్‌దళ్ సంయోజక ప్రఖండ్ అభిమాన్, పవార్ కార్యకర్తలు నిఖిల్, సాయి, సంతోష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

నేడు బంద్‌కు పిలుపు

బోథ్: బంగ్లాదేశ్‌లో హిందువుల జరుగుతున్న దాడులు, హిందూ దేవాలయాల కూల్చివేతకు నిరసనగా మంగళవారం బోథ్‌తో పాటు సొనాల గ్రామంలో బంద్ నిర్వహించనున్నట్లు హిందూ సంఘాల ఐక్య వేదిక నాయకులు పేర్కొన్నారు. వ్యాపారస్తులు సహకరించాలని కోరారు.

లబ్ధిదారులకు సేల్స్‌మెన్ అందుబాటులో ఉండాలి



డీఆర్‌డిపో వద్ద వేచి ఉన్న లబ్ధిదారులు

ఇంద్రవెల్లి: డీఆర్‌డిపోలకు సేల్స్‌మెన్ అందుబాటులో ఉండి బియ్యం పంపిణీ చేయాలని తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి సోయం రాందాస్ డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలోని గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 1వ చౌకదారు దుకాణంలో సేల్స్‌మెన్ రాక లబ్ధిదారులు పడుతున్న అవస్థలను పరిశీలించారు. విలేకరులతో మాట్లాడుతూ సేల్స్‌మెన్‌కు ఇంద్రవెల్లి 1వ డీఆర్‌డిపోతో పాటు అదనంగా వడగామ్ డీఆర్‌డిపో బాధ్యతలు అప్పగించడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని కోరారు.

నిండుకుండలా సాత్నాల..!



జైనథ్: ఆదిలాబాద్ నియోజకవర్గంలో 24వేల ఎకరాల ఆయకట్టు కలిగిన సాత్నాల ప్రాజెక్ట్ నిండుకుండలా కనిపిస్తోంది. ఈ ఏడాది వానాకాలం మొదట్లో వర్షాలు లేక వెలవెలబోయిన ప్రాజెక్ట్ ప్రస్తుతం జలకళ సంతరించుకుంది. 1.24టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యం, 286.50 మీటర్ల ఎఫ్ఆర్‌ఎల్ గల సాత్నాలలో ప్రస్తుతం 285.20 మీటర్ల ఎత్తులో 0.953టీఎంసీల నీళ్లు నిల్వ ఉన్నాయి. ప్రాజెక్ట్‌లోకి 290 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

హర్‌ఘర్ తిరంగా అభియాన్ ర్యాలీ



నేరడిగొండలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నేరడిగొండ: హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో తిరంగ యాత్ర నిర్వహించారు. బీజేపీ మండల కన్వీనర్ సాబ్లే సంతోష్ సింగ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను ఈనెల 15 వరకు నిర్వహిస్తామన్నారు. నాయకులు గట్టు నారాయణ, రాథోడ్ కమల్‌సింగ్, ఏరు రాజేశ్వర్, కోటేశ్వర్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: హర్‌ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం నిర్వహించి ఆగస్టు 15న ప్రతీ ఇంట్లో జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు రితేష్ రాథోడ్ అన్నారు. సోమవారం బీజేపీ నాయకులు మండలంలోని ముత్నూర్ నుంచి ఇంద్రవెల్లి మండలకేంద్రం వరకు జాతీయ జెండాలతో బైక్ యాత్ర నిర్వహించారు. అనంతరం బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మరణహోమం నిరసనగా అంజీ బైక్, అంబేద్కర్ విగ్రహాల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. రాజలింగు, కనక తుకారం, జైస్వాల్ శివకుమార్, చంపత్‌రావ్, దిలీప్ మోరే, రాధిక, రాజేశ్వర్, హనుమంత్‌రావ్, రాజు, తుకారాం, వినోద్, సాయినాథ్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

సీఎం సహాయనిధి నుంచి ఆర్థికసాయం

బోథ్: మండల కేంద్రానికి చెందిన ధరణి ఆపరేటర్ సిరిపురం నవీన్ వెన్నుపూసకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. కాగా చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.10 లక్షల విలువ గల ఎల్‌వోసీ అందజేసినట్లు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తెలిపారు. సంబంధిత ఎల్‌వోసీని కాంగ్రెస్ నాయకుడు చంటికి అందజేయగా సోమవారం బాధితుడు సిరిపురం నవీన్ కుమార్‌కు చంటి అందజేశారు.

వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలి

ఇచ్చోడ: వంద శాతం ఉత్తీర్ణత దిశగా తమ వంతు కృషి చేస్తున్నామని మేడిగూడ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత అన్నారు. సోమవారం పాఠశాలలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. పాఠశాలకు సెలవులు లేనప్పుడు విద్యార్థినులను ఇళ్లకు పంపించబోమన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు.

సమస్యలు తీర్చాలని ప్రజావాణిలో వినతి

బోథ్: గ్రామంలో నెలకొన్న సమస్యలు తీర్చాలని గ్రామానికి చెందిన జక్కుల వెంకటేశ్ సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో కలెక్టర్ రాజార్షి షాకు వినతిపత్రం అందించారు. మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో కల్వర్టులు, కాలువలు, వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. మండల కేంద్రంలో మూత్రశాలలు నిర్మించాలని కోరారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

బోథ్: మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జెండాను మండల అధ్యక్షుడు మున్సిఫ్ ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్, నరేశ్, అమీర్, ముక్రం, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

బోథ్: బోథ్ నియోజకవర్గానికి అత్యధికంగా నిధులు మంజూరు చేయాలని ఆదిలాబాద్ జిల్లాకు సోమవారం వచ్చిన మంత్రి సీతక్కను నాయకులు గొర్ల రాజు యాదవ్ కలిసి విన్నవించారు. వెనుకబడిన బోథ్‌ను అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో షేక్ అబూద్ ఉన్నారు.

వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ

గుడిహత్నూర్: మండల కేంద్రంలో సోమవారం విజయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సబావట్ శ్రీనివాస్ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీనివాస్ అన్న సైన్యం సభ్యులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి 100 మంది పేద వృద్ధ మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు.

బ్యాంక్ లక్ష్యాలు పూర్తి చేయాలి

ఆదిలాబాద్‌టౌన్: బ్యాంక్ లక్ష్యాలను పూర్తి చేసేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్ అన్నారు. సోమవారం శివాజీ చౌక్‌లోని ఎస్‌బీఐ బ్యాంక్‌ను నిజామాబాద్ ఏవో డిప్యూటీ జనరల్ మేనేజర్ విజయ్ కుమార్‌తో కలిసి సందర్శించారు. సామాజిక బాధ్యతగా ఐదుగురికి కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో 75 మహిళా సంఘాలకు మంజూరైన రూ.10కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం బ్యాంక్ ఆవరణలో మొక్కలు నాటారు. ఆదిలాబాద్ ఎస్‌బీఐ ఏజీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

బజార్‌హత్నూర్: మండలంలోని దేగామ గ్రామంలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో అంతర్గత రోడ్లు గుంతలమయం, బురదమయంగా మారాయి. దీంతో వాహనాల రాకపోకలతో పాటు ప్రజలు నడిచేందుకు కూడా ఇబ్బందిగా మారింది. గ్రామస్తులు ఎన్నిసార్లు గ్రామపంచాయతీలో విన్నవించుకున్న ఫలితం లేదు. దీంతో గ్రామానికి చెందిన పలువురు మిత్రులు ప్యాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, బొడ్డు భోజారెడ్డి, కొడారి నరేశ్, శేఖర్, ప్రవీణ్, మహేశ్‌లు కలిసి తమ సొంత ఖర్చులతో సోమవారం రోడ్డుపై గుంతలను పూడ్చారు.

అడేగామ(కే)లో వైద్యశిబిరం

ఇచ్చోడ: మండలంలోని అడేగామ(కే)లో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య సిబ్బంది రాథోడ్ కైలాస్, ఉత్తంసింగ్, రాజ్‌కిరణ్, సూభాష్‌ల ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ సర్వే నిర్వహించారు. అనంతరం 64 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వర్షకాలంలో దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ఆదిలాబాద్‌రూరల్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని మండల వైద్యాధి కారి సర్ఫరాజ్ సూచించారు. సోమవారం మండలంలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు వైద్య పరీక్షలు చేశారు. వైద్యుల సూచనల మేరకు మాత్రలు వేసుకోవాలన్నారు. అంకోలి ప్రాథమిక ఆరో గ్య కేంద్రంలో, వివిధ సబ్ సెంటర్‌లలో విధులు నిర్వర్తించి బదిలీ, పదోన్నతులపై వెళ్తున్న పలువురు వైద్య సిబ్బందిని సోమవారం సత్కరించి వీడ్కోలు పలికారు.

తాంసి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. మండలంలోని 12 మంది గర్భిణులకు వైద్యాధికారి శ్రావ్యవాణి వైద్యపరీక్షలు నిర్వహించారు.

ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి చేయాలి

ఆదిలాబాద్‌టౌన్: ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎయిడ్స్, కుష్ఠు నివారణ అధికారి గజానన్ అన్నారు. అంతర్జాతీయ యువజన ఉత్సవం పురస్కరించుకొని పట్టణంలోని వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో విద్యార్థులకు హెచ్‌ఐవీ, రక్తదానం, సుఖవ్యాధులు, ఎయిడ్స్‌పై సోమవారం అవగాహన కల్పించారు. పలు రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, సర్టిఫికె ట్లు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవగాహనతోనే హెచ్‌ఐవీని అరికట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో నాగరాజు, అనిల్ కుమార్, సతీష్, రాజశేఖర్, భానురేఖ, సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో సోమవారం బ్యాంక్, పోస్టల్ సేవలపై అవగాహన కల్పించారు. ఆదిలాబాద్ హెడ్‌పోస్టాఫీస్ ఆధ్వర్యంలో ఖాతాలు తెరవడం, వివిధ రకాల ఖాతాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. బ్యాంక్ సేవల వినియోగంపై వివరించారు. గంగాధర్, రాజేశ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

పచ్చకామెర్లతో ఒకరు మృతి

ఇంద్రవెల్లి: పచ్చకామెర్లతో ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని వాల్గొండ గ్రామ పంచాయతీ పరిధిలోని పొల్లుగూడలో చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మెస్రం మనోహర్ కొంత కాలంగా పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతున్నాడు. మూడు రోజుల క్రితం కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆరోగ్యం కుదుట ప డడంతో ఆదివారం ఇంటికి తీసుకొచ్చారు. సోమవారం తెల్లవారు జామున పరిస్థితి విషమించడంతో ఆదిలాబాద్ తరలిస్తుండగా మృతి చెందాడు. మృతునికి భార్య జాంబోబాయి, కుమారుడు వినోద్, కూతుర్లు దినేశ్వరి, విజయ ఉన్నారు.

ఒకరి అదృశ్యం

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలోని తాటిగూడకు చెందిన ఆడెపు శంకర్ ఆదివారం నుంచి అదృశ్యమైనట్లు సోమవారం ఆయన తండ్రి రాజన్న టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆదివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన శంకర్ తిరిగి రాలేదని పేర్కొన్నారు. కాగా శంకర్ భార్య గత నెలరోజుల క్రితం పుట్టింటికి వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విష్ణుప్రకాశ్ తెలిపారు.

ఆరోగ్య భారతి నూతన కమిటీ

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా ఆరోగ్య భారతి నూతన కమిటీని జిల్లా కేంద్రంలో సోమవారం ఎన్నుకున్నారు. ఇందూర్ విభాగ్ సంఘ చాలక్ నిమ్మల ప్రతాప్‌రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్య అధ్యక్షుడిగా డాక్టర్ రాహుల్, అధ్యక్షుడిగా టి.ప్రతాప్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఓంప్రకాశ్, డాక్టర్ రంజిత్, కార్యదర్శిగా బి.గంగయ్య, సహ కార్యదర్శులుగా డాక్టర్ శ్రీధర్ మెట్‌పెల్లివార్, డాక్టర్ రాహుల్, కోశాధికారిగా డాక్టర్ తిరుమల్, మహిళ ప్రముఖ్‌గా గంగ, యోగా ప్రముఖ్‌గా డాక్టర్ స్వాతి, విద్యాలయ ప్రముఖ్‌గా కృష్ణకుమార్, స్వస్థగ్రామ యోజన ప్రముఖ్‌గా లక్ష్మణ్, గృహవైద్య ప్రముఖ్‌గా నరేందర్, ఆరోగ్య మిత్ర ప్రముఖ్‌గా దీపక్ పుష్కర్, సభ్యులుగా గంభీర్, సత్యనారాయణ గౌడ్, ఎస్.వెంకట్ ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

జీకే బుక్స్ పంపిణీ చేసిన పూర్వ విద్యార్థి



జీకే బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న పూర్వ విద్యార్థి

ఆదిలాబాద్‌రూరల్: మావల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుని వరంగల్ జిల్లా తాడ్వాయి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థి ననిగంటి శ్రీకాంత్ రెడ్డి సోమవారం తాను చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు జనరల్ నాలెడ్జి బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ప్ర ధానోపాధ్యాయురాలు సరోజ, ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, మధు, సుదర్శన్, సుధారాణి, మహేశ్, రమాబాయి, కుసుమ, పూర్వ విద్యార్థి దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.